

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 118 బుధవారం 26 - 08 - 2026 పేజిలు : 08 వెల : 4

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ
# వేగవంతం చేయాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 25 :** మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి - మిగతా 2 లో



## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

- మాజీ మంత్రి హరీశ్ రావు
- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 25 :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ - మిగతా 2 లో

## దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు




- ఆరోగ్యం క్షీణించడంతో దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్‌గా 48 గంటల దీక్షకు పిలుపు
- రక్తపోటు పడిపోవడంతో రెండో రోజే దీక్షను ముగించాలని సూచించిన సీనియర్ నేతలు
- నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన ఎంపీ కె. లక్ష్మణ్

## 4 కాళ్లు, 4 చేతులు
# వింత శిశువు జననం

- ఛాతీ భాగంలో అతుక్కుని ఉన్న అదనపు అవయవాలు
- జన్యుపరమైన సమస్యే కారణమని వైద్యుల ప్రాథమిక అంచనా
- శస్త్రచికిత్స కోసం ప్రత్యేక వైద్య పరీక్షలకు ఏర్పాట్లు
- మెరుగైన చికిత్స నిమిత్తం జబల్‌పూర్‌కు ఎయిర్ అంబులెన్స్‌లో తరలింపు



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 25 :** మధ్యప్రదేశ్‌లో ఒక అరుదైన వైద్య పరిణామం చోటుచేసుకుంది. లవ్‌కుష్‌నగర్‌లో ఓ మగ శిశువు నాలుగు కాళ్లు, నాలుగు చేతులతో జన్మించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆ శిశువును చూసేందుకు భారీగా తరలివచ్చారు. వైద్యుల ప్రాథమిక సమాచారం ప్రకారం, శిశువు ఛాతీ భాగం - మిగతా 2 లో

## డిజిటల్ పేమెంట్ జర్నీలో
# యూపీఐ టర్నింగ్ పాయింట్




- ప్రతి భారతీయుడు గర్వపడాలి , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 25 :** దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో - మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే
# వైసీపీదే విజయం




- వైసీపీ అధినేత జగన్
- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య




## ఉత్తరాదిన భారీ వర్షాలు, దక్షిణాదిన పొడి వాతావరణం

- దేశంలో విభిన్న వాతావరణం
- దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో వారం పాటు పొడి వాతావరణం
- ఝార్ఖండ్‌పై అల్పపీడనం ప్రభావంతోనే ఈ మార్పులు
- బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌కు అతి భారీ వర్ష సూచన




## తొలిసారిగా మహిళలకు
# కమాండో శిక్షణ

- ఎన్ఎస్‌జీ కీలక ముందడుగు
- మహిళల కోసం తొలి కమాండో కన్వర్షన్ కోర్సును ప్రారంభించిన ఎన్ఎస్‌జీ
- రాష్ట్ర పోలీసు, కేంద్ర బలగాల మహిళా సిబ్బందికి ఈ శిక్షణ
- 12 వారాల పాటు కఠినమైన కౌంటర్ టెర్రరిజం శిక్షణ

## ‘వెలిగొండ జలసిరులు
# అభివృద్ధికి రెక్కలు’

- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు అంటూ సీఎం ట్వీట్
- 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ ఎక్స్ వేదికగా తన భావాలను వ్యక్తం చేసిన సీఎం
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 25 :** ‘వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు’ అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ తన భావాలను వ్యక్తం చేశారు. ఈనెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల పొలాలకు నీరు, యువకులకు ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా సంకల్పించామన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలకు ఇంటింటికి కుళాయి ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామంటూ సీఎం భరోసా ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను సీఎం జతచేశారు.భగీరథ ప్రయత్నంతో, గొప్ప సంకల్పంతో ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సమస్యలను అధిగమించి వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలలను అందించబోతున్నామని చంద్రబాబు అన్నారు. 30 ఏళ్ల క్రితం తీవ్ర కరవు ప్రాంతంగా, అత్యంత - మిగతా 2 లో

## ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- సమ్మె విరమిస్తున్నట్టు కోర్టుకు తెలిపిన జూనియర్ డాక్టర్లు
- తమ డిమాండ్లు నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విన్నపం
- రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 25 :** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న జూనియర్ వైద్యుల (జూడా) సమ్మెకు తెరపడింది. తమ సమ్మెను విరమిస్తున్నట్లు జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు హైకోర్టుకు స్వయంగా నివేదించారు. జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా, విధుల్లోకి చేరుతున్నామని చెబుతూనే సమ్మెను విరమిస్తున్నట్లు జూడాలు న్యాయస్థానానికి స్పష్టం చేశారు. అదే సమయంలో, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.జూనియర్ - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆనాటి భారత్ - చైనా జ్ఞానమైత్రి ఇప్పుడూ కావాలి!

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తి అవుతున్న తరుణంలో 'కాక్రోచ్' పేరుతో వార్తల్లో క్రియాశీలంగా మారిన ఒత్తిడి గుంపులను మన మేధావులు కొందరు కేంద్ర ప్రభుత్వ వైఫల్య కోణం నుంచి చూస్తున్నారు. మరికొందరు అందులో మోదీ సర్కారు తప్పేమీ లేదు, చైనాలోని మన మేలుకోరని మేధావులతో కలిసి ఇక్కడి కొందరు చేస్తున్న కుట్రగా దీన్ని విమర్శిస్తున్నారు. ఇక ఆందోళనలు చేసిన వారిని 'కాక్రోచ్'లు అంటుంటే, చైనాలోని మేధావులను 'ఎలుకలు' అంటున్నారు. సమకాలీన పరిణామాలపై ఈ వ్యాఖ్యలు ఎలా ఉన్నా భారత్--చైనాల మధ్య ఇచ్చిపుచ్చుకోటాలు ఈనాటివి కావు.క్రీ.శ. ఐదవ శతాబ్దిలో మొదలైన జ్ఞానశోధన భారత--చైనాల మైత్రికి పునాదులు వేసింది. ఆధునిక భారత చరిత్రలో నెహ్రూ యుగంగా పరిగణించే కాలంలో ఆ శోధన ఒక స్ఫూర్తి అయింది. ఆనాడు భారత్ నుంచి చైనాకు పెద్ద ఎత్తున పండిత వర్గం వెళ్లి అక్కడ ఏళ్ల తరబడి నివాసం ఉండి వారికి సంస్కృతాన్ని బోధిస్తూ చీనీ భాషలోకి సంస్కృత గ్రంథాలను వారు తర్జుమా చేశారు. వారిలో ప్రముఖుడు కాశ్యప మాతంగ. కీ.శ. 67లో మింగ్ చి చక్రవర్తి ఆహ్వానంపై చైనా వెళ్ళిన కాశ్యప 'లో' నదీ తీరంలోని లోయాంగ్ పట్టణంలో నివాసం ఉన్నాడు. భారత్ నుంచి ఇలా చైనా వెళ్ళిన ప్రముఖుల్లో-- బుద్ధభద్ర, జీనభద్ర, ధర్మరక్ష, కుమారజీవ, పారమార్ధ, జీనగుప్త, బోధిధర్మ మొదలైన వారు ఉన్నారు.వీరిలో ప్రతి ఒక్కరూ తమ శిష్యులతో, బౌద్ధ భిక్షువుల బృందాలతో కలిసి చైనాకు తరలివెళ్లారు. ఒక దశలో (కీ.శ. 6వ శతాబ్దికి) ఒక్క లియాంగ్ పరగణాలోనే మూడు వేల మంది భారతీయ బౌద్ధ భిక్షువులు, పది వేల భారతీయ కుటుంబాలు ఉండేవి. వీరు తమతో ఎన్నో సంస్కృత గ్రంథాలను అక్కడికి తీసుకుని వెళ్లి, వాటిని చీనీ భాషలోకి తర్జుమా చేశారు. వీరిలో కొందరు నేరుగా చీనీలో గ్రంథాలనూ రాశారు. కుమారజీవ చీనీ భాషలో 47 గ్రంథాలను రాసిన సుప్రసిద్ధ రచయిత. ఇక జీవగుప్త 37 సంస్కృత గ్రంథాలను చీనీ భాషలోకి అనువదించారు. వీరి రాకపోకలకు ఈ సారస్వత ఆదాన ప్రదానాలకు కీ.శ. 427లో ప్రారంభమైన మన నలంద విశ్వవిద్యాలయమే సమన్వయ కేంద్రంగా ఉండేది. ఇలా భారత్ నుంచి చైనా వెళ్ళిన పండితుల వద్ద అక్కడ శిష్యులుగా చేరిన చైనా ప్రముఖులు ఎందరో ఉన్నారు. ప్రముఖ యాత్రా చరిత్రకారుడుగా మన చరిత్ర గ్రంథాల్లో ప్రస్తావించే ఫాహియాన్ (కీ.శ. 337--422) కుమారజీవకు శిష్యుడు. భారత్‌లో పర్యటనకు బయలుదేరే ముందు గురువు కుమారజీవను ఫాహియాన్ సంప్రదిస్తాడు. అప్పుడు కుమారజీవ ఇలా సలహా ఇస్తాడు: "భారత్‌లో నీ సమయమంతా మత సంబంధమైన జ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవడానికే వెచ్చించవద్దు. అక్కడి ప్రజలు, వారి జీవన విధానం కూడా క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యి; అప్పుడు చైనాకు ఆ దేశ ప్రజలను అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది".చాలా ఆసక్తికరమైన అంశం ఇది. ఆసియాలోని ఇరుగు పొరుగు దేశాల మధ్య భవిష్యత్తులో ఏర్పడాల్సిన సత్సంబంధాల అవసరాన్ని నాటి పండితులు గుర్తించడం ఇందులో మనకు కనిపిస్తుంది. కుమారజీవ దూరదృష్టి ఫలితాలు హుయన్ త్సాంగ్ (602--664) కాలంలో కనిపిస్తాయి. రెండు దేశాల పాలకుల దృష్టిలో హుయన్ త్సాంగ్ ఒక గౌరవనీయుడైన ఇరుదేశాల ప్రతినిధిగా గుర్తింపు పొందాడు. భారత్ నుంచి ఆయన తనతో చైనా తీసుకువెళ్ళిన 645 సంస్కృత గ్రంథాలను, అక్కడి చక్రవర్తుల సహకారంతో ఒక పండిత బృందాన్ని ఏర్పాటు చేసి వాటిని చీనీలోకి తర్జుమా చేయించాడు.హుయన్ త్సాంగ్ భారత్ నుంచి చైనా తిరిగి వెళ్ళిన తర్వాత, రెండు దేశాల మధ్య అప్పటి వరకు ఒకరి పట్ల మరొకరికి ఉన్న అభిప్రాయాలకు 'కొత్త చూపు' వచ్చి చేరింది. భారత్‌లో కనూజ్ రాజధానిగా పరిపాలిస్తున్న హర్షవర్ధనుడు -- చైనా టి యాంగ్ చక్రవర్తి ఇరువురూ స్నేహపూర్వకంగా రాయబారులను పంపుకున్నారు. ఆసియాలోని ఈ రెండు పెద్ద దేశాల మధ్య సారూప్యత గల అంశాలు స్పష్టమైన రూపుతీసుకున్నాక, వాటి ప్రభావం సమాంతరంగా తూర్పు ఆసియాలో ఉన్న చిన్న దేశాల్లో కనపడింది.ఈ దేశాలు తొలుత బ్రాహ్మణిజం ఆధిపత్యంలో ఉండి, తర్వాత క్రమంగా బౌద్ధంలోకి మారాయి. తొలుత ఈ రెండు మతాలూ ఒక దశ వరకు సామరస్యపూర్వకంగా ఉండేవి. తర్వాత వీటి మధ్య స్పర్ధ మొదలయింది. అయితే ఆ స్పర్ధ క్రమంగా పోరుగా మారడానికి మాత్రం కారణం ఆధ్యాత్మిక వైరం కాదు. అందుకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య కారణాలు ఉన్నాయి అంటారు నెహ్రూ. కాలక్రమంలో సముద్ర వాణిజ్య మార్గాల పైన గుత్తాధిపత్యం ఈ దేశాల మనుగడకు కీలకం అయింది. ఐదవ శతాబ్ది నాటికి ఈ దేశాల్లో మహా నగరాలు ఏర్పడ్డాయి.తొలుత జ్ఞాన తృష్ణను తీర్చుకోవడానికి మొదలైన ప్రస్థానం మనిషిని కొత్త తీరాలకు తీసుకువెళితే, కొత్త జాతులతో మొదలై విస్తరించిన స్నేహపూర్వక సంబంధాలు క్రమక్రమంగా వాణిజ్య కేంద్రంగా మారాయి. 2008 నాటి ప్రపంచ ఆర్థిక మాంద్యం, పలు మొదటి ప్రపంచ దేశాలను తాకిన స్థాయిలో మనల్ని తాకలేకపోయింది. ఆర్థిక సంస్కరణల అమలులో మన కంటే ముందు ఉన్న ఆసియా దిగ్గజం చైనా అప్పటికే ప్రపంచ మాంద్యం ప్రకంపనాలు తనని తాకకుండా నిలువరించగలిగింది. అది మొదలు క్రమక్రమంగా ప్రపంచ దేశాల దృష్టి యూరప్ నుంచి ఆసియా మీదికి మళ్ళింది. 18వ శతాబ్ది వరకు ప్రపంచ జీడీపీలో సగభాగం ఆసియాది అంటే అందుకు ఆశ్చర్యం అక్కరలేదు. అయితే, ఈ ఇరుదేశాల ప్రాధాన్యాల్లో ఇప్పుడు 'జ్ఞానం' మసకబారి 'విపణి' పెద్దపీట ఎక్కి కూచుంది. చైనా మళ్ళీ 'సిల్క్ రూట్' పునరుద్ధరణ అంటూ తన వాణిజ్య ఆబకు గత చరిత్ర సొబగులు అద్ది, 'వన్ బెల్ట్--వన్ రోడ్' ప్రాజెక్టుతో 'ఆఫ్రో--ఆసియా' మ్యాప్ పైకి దూసుకువచ్చింది.స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వార్షిక నివేదిక ప్రకారం అత్యధిక సైనిక వ్యయంతో ముందున్న మొదటి మూడు దేశాల్లో చైనా, ఇండియా ఉన్నాయి. చైనా, పాకిస్థాన్‌లతో ఇండియా ఎదుర్కొంటున్న ఒత్తిడి, శత్రుత్వం, మన రక్షణ వ్యయం ఇంతగా పెరగడానికి ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు సిప్రిలో సీనియర్ పరిశోధకుడు సైమన్ టి. వైజ్‌మెన్. పశ్చిమాసియా శాంతి ఒప్పందాల చర్చలకు పాకిస్థాన్ వంటి దేశాలను మధ్యవర్తులుగా అమెరికా ఎంచుకొంటుంటే, చైనాతో మైత్రి నుంచి దూరమై చాలా దూరం వచ్చేశాక, మనం ఇక్కడ సరిచేసుకోవలసిన వాటిని పట్టించుకోకుండా సమస్యనంతా చైనా ఎలుకల పైకి నెట్టడం విజ్ఞతేనా? మనం చేయవల్సిన వాటిని చేయకుండా ఎవరినో వేలెత్తి చూపటంతో సమస్యలు పరిష్కారం అవుతాయా?

## 'వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు'



**మొదటిపేజీ తరువాయి -** వెనుకబాటుతనంతో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలు మార్చేందుకు తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టును నా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ నెల 31వ తేదీన మార్కాపురం జిల్లా ఈ చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతుందని చంద్రబాబు అన్నారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరును అలాగే లక్షలాది మందికి తాగునీటిని అందించి, తరతరాలుగా కరవుతో పోరాడిన ప్రజలకు ఉపశమనం కల్పించడమే లక్ష్యమన్నారు. వెలిగొండ జల విజయంతో కరవు ప్రాంతంలో కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్నామన్నారు.మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చామని వివరించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల జీవితాలు మార్చాలి, వెనుకబాటును దూరం చేయాలనే గట్టి పట్టుదలతో శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు కృష్ణమ్మను తీసుకు వస్తున్నామన్నారు. ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా ఇదే "సీబీఎన్ అనే నేను" సంకల్పం అని చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడూ అనే నేను స్ఫూర్తితో పనిచేసి వ్యక్తిగత విజయాలు సాధిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం



**మొదటిపేజీ తరువాయి -** స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

**మొదటిపేజీ తరువాయి -**

కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు. అదే విధంగా ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ద్వారా యూపీఐ పిన్ ఏర్పాటు ప్రక్రియను మరింత సులభతరం చేశారు. ముఖ్యంగా తొలిసారి యూపీఐని ఉపయోగించే వారు, సీనియర్ సిటిజన్లు, కార్డులు సులభంగా అందుబాటులో లేని వారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది.

## తొలిసారిగా మహిళలకు కమాండో శిక్షణ




**మొదటిపేజీ తరువాయి -** భారత ఉగ్రవాద వ్యతిరేక పోరాట విభాగంలో మహిళల కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించే దిశగా జాతీయ భద్రతా దళం (ఎన్‌ఎస్‌జీ) చారిత్రాత్మక ముందడుగు వేసింది. తొలిసారిగా వివిధ రాష్ట్రాల పోలీసు దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) మహిళా సిబ్బంది కోసం హర్యానాలోని మానేసర్‌లోని ఎన్‌ఎస్‌జీ శిక్షణా అకాడమీలో 'మహిళా కమాండో కన్వర్షన్ కోర్సు' (ఎంసీసీసీ)ను ప్రారంభించింది. నారీశక్తి సాధికారతలో ఇదొక నూతన అధ్యాయమని ఎన్‌ఎస్‌జీ పేర్కొంది. 'సాహసవంతులే నాయకత్వం వహిస్తారు' అనే స్ఫూర్తిదాయక నినాదంతో ఈ కోర్సును రూపొందించారు. మొత్తం 12 వారాల పాటు సాగే ఈ అత్యంత కఠినమైన శిక్షణ ద్వారా మహిళా సిబ్బందిని శారీరక, సాంకేతిక, పోరాట రంగాలలో అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లలో వారిని కీలక బాధ్యతల కోసం సిద్ధం చేయనున్నారు.ఈ శిక్షణలో భాగంగా కఠినమైన శారీరక దారుఢ్యం, అధునాతన ఆయుధాల వినియోగం, మార్క్స్‌మన్‌షిప్, వ్యూహాత్మక దాడులు, బందీల విముక్తి వంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రత్యేక తర్ఫీదు ఇస్తారు. ఈ శిక్షణ కేవలం వ్యక్తిగత నైపుణ్యాల పెంపునకే కాకుండా, వివిధ భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచడానికి కూడా దోహదపడుతుందని ఎన్‌ఎస్‌జీ స్పష్టం చేసింది.శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సిబ్బంది తమ మాతృ సంస్థలకు తిరిగి వెళ్లి, అక్కడ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా దేశవ్యాప్తంగా ఉగ్రవాద నిరోధక సామర్థ్యం మరింత పటిష్ఠం కానుంది. ఈ విశిష్టమైన కార్యక్రమం గురించి ఎన్‌ఎస్‌జీ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. సంక్లిష్టమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో మహిళలను సన్నద్ధం చేసే ప్రక్రియలో ఈ కోర్సు ఒక మైలురాయిగా నిలవనుంది.

## దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రెండో రోజే విరమించారు. దీక్షలో ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో, పార్టీ సీనియర్ నేతల సూచన మేరకు మంగళవారం దీక్షను ముగించారు.సోమవారం ప్రారంభమైన ఈ దీక్షలో రాంచందర్ రావు ఆరోగ్యం మంగళవారం క్షీణించింది. ఆయన రక్తపోటు (బీపీ) గణనీయంగా పడిపోవడంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. దీంతో, సీనియర్ నేతలు దీక్షను విరమించాలని ఆయనకు సూచించారు. అనంతరం, పార్టీ సీనియర్ నేత, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్.. రాంచందర్ రావుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.అంతకుముందు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు దీక్షా శిబిరానికి వచ్చి రాంచందర్ రావుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని హితవు పలికారు.దీక్ష విరమించడానికి ముందు రాంచందర్ రావు 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "తెలంగాణ విద్యార్థుల గొంతుక.. 58 ఏళ్ల యువ నేతగా చెప్పుకునే వ్యక్తికి కానీ, హైదరాబాద్‌లోని ఆయన గులాంకు కానీ వినిపించడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడంతో 40 లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారు" అని ఆయన ఆరోపించారు.దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "యువతకు తామే సంరక్షకులమని చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓ బూటకం. తెలంగాణ యువత మేల్కొంది, ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉంది" అని రాంచందర్ రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, రేపు ఇదే యువత ప్రభుత్వాన్ని గద్దె దించుతుందని ఆయన అన్నారు.

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?




**మొదటిపేజీ తరువాయి -** మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు.వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు. 30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని... పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

**మొదటిపేజీ తరువాయి -** వైద్యులు లేవనెత్తిన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన హైకోర్టు, వారి సమస్యల పరిష్కారంపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఈ స్పష్టమైన ఆదేశాలతో జూనియర్ వైద్యులు తమ నిరసనను ఉపసంహరించుకోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి.


## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి -** మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్‌కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## 4 కాళ్లు, 4 చేతులు వింత శిశువు జననం

**మొదటిపేజీ తరువాయి -** నుండి ఈ అదనపు అవయవాలు పెరిగినట్లు గుర్తించారు.ఈ అసాధారణ పరిస్థితికి జన్యుపరమైన లోపాలు కారణం కావొచ్చని వైద్యులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అదనంగా ఉన్న కాళ్లు, చేతులను శస్త్రచికిత్స ద్వారా తొలగించే అవకాశాలను వారు పరిశీలిస్తున్నారు. అయితే, సర్జరీకి ముందు ఆ అవయవాల్లోని రక్త ప్రసరణ వ్యవస్థ, ఎముకల అనుసంధానం వంటి కీలక అంశాలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం శిశువుకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాతే శస్త్రచికిత్సపై తుది నిర్ణయం తీసుకుంటామని వైద్యులు స్పష్టం చేశారు. ఇదిలావుండగా, శిశువుకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు తక్షణమే స్పందించారు. బాలుడిని ఎయిర్ అంబులెన్స్ ద్వారా జబల్‌పూర్‌లోని ప్రత్యేక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిపుణులైన వైద్యుల బృందం శిశువు ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

## దేశంలో విభిన్న వాతావరణం




**మొదటిపేజీ తరువాయి -** దేశంలోని వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను వెల్లడించింది. రానున్న రోజుల్లో ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అదే సమయంలో పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొంది. ఝార్ఖండ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ వాతావరణ మార్పులు సంభవిస్తున్నట్లు తెలిపింది.ఐఎండీ నివేదిక ప్రకారం, అల్పపీడన ప్రభావంతో తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల పాటు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, దక్షిణాది రాష్ట్రాల్లో రానున్న వారం రోజుల పాటు వర్షపాతం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేసింది.మధ్య భారతదేశంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆగస్టు 29 వరకు, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 31 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ అల్పపీడనం రేపటి ఉదయానికి పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.ఇక దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించగా, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రానున్న మూడు రోజుల పాటు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

## కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో




**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 25 (వార్త వేకువ) :** గుర్రంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఈరోజు సర్పంచ్ తాటి వాణి అధ్యక్షతన వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని సర్పంచ్ తాటి వాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవ దాసు, కళాశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తాటి వాణి సర్పంచ్, కృష్ణసాగర్ గ్రామపంచాయతీ.

## చౌటుప్పల్ లో తెలంగాణ పోలీస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ



**చౌటుప్పల్,ఆగష్టు25 (వార్త వేకువ) :** తెలంగాణ పోలీస్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఎన్నికల నిర్వహణ అధికారి జి.మన్మథ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించారు. ఎన్నికల్లో అర్హత కలిగిన పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

**ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు**

1. కె.నాగరాజు–పీసీ 3685 ,2. పి.శ్రీను–పీసీ 4618,3. వి.శ్రీనివాస్ –హెచ్ సి 1843,4. వి.వీర కృష్ణ–పీసీ 96,5. వి.ఉపేందర్ –పీసీ 181, ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా మరియు పారదర్శకంగా కొనసాగిందని సిఐ మన్మథకుమార్ తెలిపారు.

## సర్పంచ్ మడకం మూలమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

### వెంకటాపురం గ్రామంలో వైభవంగా వన మహోత్సవం




**భద్రాద్రి జిల్లా ఆగస్టు 25 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ,నందు గల పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం వెంకటాపురం సర్పంచ్, మడకం మూలమ్మ, అధ్యక్షతన,వన మహోత్సవం, సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో, గాని అంగన్వాడి కేంద్రాలలో మరియు వెంకటాపురం గ్రామంలో, మొక్కలు నాటినారు. అలాగే గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, షూస్, స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ చేతుల మీదుగా,అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్, మడకం మూలమ్మ మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులలో గాని క్రీడాలలో చిన్నతనం నుండే పట్టుదలతో ముందుకు వెళ్తూ, ఉన్న ఊరికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నతమైనటువంటి స్థాయికి ఎదగాలని సూచిస్తూ, అలాగే మొక్కలు ప్రతి ఒక్కరు నాటడం వాటిని పెంచుకోవడం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా,భావితరాలకు,ఆరోగ్యకరమైన, వాతావరణాన్ని, అందించవచ్చుని, సర్పంచ్ మూలమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కేంద్రం టీచర్లు గ్రామపంచాయతీ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీ, ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ విక్రమ్,వార్డు మెంబర్లు తాటి శ్రీను, గ్రామ మహిళలు కల్లూరి పావని మంగమ్మ,రమాదేవి గ్రామ నాయకులు మడకం బద్రి, కందాల అనిల్ గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మండలంలో ఘనంగా వన మహోత్సవం



**కల్వకుర్తి ఆగష్టు 25 (వార్త వేకువ ):** నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామం లో వనమ హోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిధి గా అదనపు కలెక్టర్ దేవ సహాయం మొక్కని నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గీత, ఎంపీవో వెంకటేశ్వర్లు ఏపిఓ సుగురు రాజు ఏపీఎం.పల్లె చంద్రయ్య సెక్రటరీ భారతమ్మ టి ఏ సురేష్ ఎఫ్ ఏ నరేందర్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మైసిగండి దేవాలయంలో హుండీ లెక్కింపు

### 29.43 లక్షల ఆదాయం



**కడ్తాల్ ఆగష్టు 25 ( వార్త వేకువ ) :** కడ్తాల్ మండలం మైసిగండి శ్రీ మైసమ్మ దేవత, శివాలయ, రామాలయ దేవస్థానంలో మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. 148 రోజులకు గాను మొత్తం 29,43,801 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దేవాదాయ శాఖ సుపరింటెండెంట్ డి. రాజేశ్వర్, ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోళి, ఈవో మఠం వీరేశం ఆధ్వర్యంలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, బ్యాంక్ సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ‘హలో జర్నలిస్ట్.... చలో ఢిల్లీ” గోడపత్రికను తన నివాసంలో ఆవిష్కరించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

### తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)కు సంపూర్ణ సహకారం అందిస్తాం..

### యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించిన ఎంపీ ఈటల రాజేందర్




**హైదరాబాద్ సిటీ బ్యూరో ఆగస్టు 25 (వార్త వేకువ) :** తెలంగాణ సకల జనుల ఆకాంక్షను నెరవేరుస్తూ పోరాడి సాధించుకున్న, తెలంగాణ ఉద్యమంలో మమేకమైనటువంటి తెలంగాణ జర్నలిస్టుల సమస్యలపై తాను పార్లమెంట్ లో చర్చించానని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అమీన్ పూర్ లోని తన నివాసంలో తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, తొలివార్త తెలుగు దినపత్రిక ఎడిటర్ లింగాల నరేందర్ గౌడ్, నేటి దర్శిని తెలుగు దినపత్రిక ఎడిటర్ కట్టా సత్యనారాయణ, వార్తా వేకువ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆవనగంటి అనిల్ కుమార్ ప్రతినిధులు మంగళవారం ఈటలను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెలలో 15, 16, 17 తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరగనున్న హలో జర్నలిస్ట్.... చలో ఢిల్లీ కార్యక్రమ గోడ పత్రికను ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ రాష్ట్ర కమిటీ పద్ధతులను క్షుణ్ణంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జాతీయస్థాయిలో చర్చించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఎంపీ పేర్కొన్నారు. వృత్తినే జీవనాధారంగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎంతోమంది నిరుపేద జర్నలిస్టులకు, నిరుపేద ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపి సూచించారు. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరోగ్య సంక్షేమ పథకాలను జర్నలిస్టులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై త్వరలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు, వివిధ తెలుగు దినపత్రికల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్



**కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ ఆగష్టు 25 (వార్త వేకువ ) :** కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని కడ్తాల్ మాజీ జడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ నాయకులు ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కలిసి శాలువా కప్పి,పూలమాల వేసి అత్యంత ఘనంగా సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. పదవిలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించే గొప్ప జన హృదయ నేత జైపాల్ యాదవ్ అని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ వికాసానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, నిరుపేదలకు, కార్యకర్తలకు ఆయన ఎల్లప్పుడూ కొండంత అండగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆయన ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, అమంగల్ మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, డైరెక్టర్ జోగు వీరయ్య, సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ కడారి రామ కృష్ణ, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, నాయకులు మంగళపల్లి నరసింహ,కోట్య గోపాల్,పర్వతాలు యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ గార్డెన్స్ కాలనీలో ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్‌ప్రారంభించిన ఎమ్.ఎల్.ఎ



**ఎల్ బి నగర్ నియోజకవర్గం ఆగష్టు 28(వార్త వేకువ) :** నాగోల్ డివిజన్ పరిధిలోని విజయ గార్డెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ మరియు చిల్డ్రన్స్ పార్క్‌ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో ఎమ్మెల్యే గారు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యం,పిల్లల ఆటలు మరియు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కాలనీ ప్రజలు తమకు అవసరమైన సౌకర్యాలను కల్పించిన ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పటి.చిరంజీవి, శిల్పరెడ్డి, పోచంపల్లి రాజేందర్ రెడ్డి కాలనీ అధ్యక్షులు రాంచంద్రరెడ్డి, మల్లారెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కల్వకుర్తి ఆగష్టు 25( వార్త వేకువ ) :** అన్నదానం మహాదానమని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ బావాండ్ల మధు అన్నారు. మంగళవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు అన్నదానం చేయడం ఎంతో మంచి విషయం అన్నారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవలు మరింత ముందుకు తీసుకెళ్లాలని మధు కోరారు. 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ తాజా మాజీ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సామాజిక సేవలో విభిన్నంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. అన్నదానానికి సహకరించిన మదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దార మౌని గణేష్ నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, రాజు, శ్రీశైలం, భీమయ్య, బాలయ్య, భీమ్లా నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ

### మండల,కాంగ్రెస్,పార్టీ,అధ్యక్షుడు, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 25 (వార్త వేకువ) :** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ కమిటీ, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,తీవ్రంగా,ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఏం సాధించారని ఈ ర్యాలీలు? సుమారు నెల రోజులుగా ప్రజల ముందుకు ఎందుకు రాలేదు? ఆరోపణలు వచ్చిన నాటి నుంచి ప్రజలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు బయటకొచ్చి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది” అని అన్నారు.“ఒక మహిళ చేసిన ఆరోపణలు ఏమిటి? మీ ఇద్దరి మధ్య లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలు నిజం కాదా? ఆ మహిళ ఫిర్యాదు మేరకు బి ఎన్ ఎస్, సెక్షన్ 69, 351(2) కింద కేసు నమోదైనట్లు చెబుతున్న నేపథ్యంలో, ఈ అంశాలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మీపై లేదా?” అని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ప్రశ్నించారు. నిప్పు లేనిదే పొగ రాదు’ అన్నట్లు. ఆరోపణలు వచ్చిన తర్వాత ఇన్ని రోజులు ప్రజలకు దూరంగా ఉండటానికి కారణం ఏమిటి? తప్పు లేదని చెబుతున్నప్పుడు ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత లేదా?”అని,ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత స్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక స్థాయి రేగా కాంతారావుకు లేదు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు” అని అన్నారు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతంలో మీరు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి” అని ఇక్బాల్ హుస్సేన్ ప్రశ్నించారు. సుమారు నెల రోజులుగా ప్రజలకు దూరంగా ఉండి, మాజీ ఎమ్మెల్యేగా ఉండి నీవు ఏమి ఉద్ధరించినావని, ఇప్పుడు ర్యాలీలు నిర్వహించి ఏదో గొప్ప పోరాటం చేసినట్లు మాట్లాడటం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. నిజంగా ప్రజల కోసం పోరాడే నాయకుడైతే ప్రజల ముందుకు వచ్చి ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది” అని అన్నారు. ఒకప్పుడు బడి పంతులు,గా ఉన్న నీవు కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి, కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన బీఫామ్ పై పార్టీ నాయకుల కార్యకర్తల మద్దతుతో రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిపించాం. మొన్న జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బీఫామ్ పై బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయావు. రేగా, కు కాంగ్రెస్ పార్టీ, గుర్తింపునిచ్చి, రాజకీయంగా అవకాశం ఇచ్చి, ఆనాడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా ప్రజల ముందుకు తీసుకువచ్చింది. ఆ విషయం మర్చిపోయావా రేగా కాంతారావు, అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. అనంతరం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి, ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వంలో బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. ఈరోజు అదే కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,మంత్రులను,పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ని విమర్శించడం సిగ్గుచేటు” అని, ఇక్బాల్ హుస్సేన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మీ ఆస్తులు, వాటి పెరుగుదల, వాటికి సంబంధించిన ఆదాయ వనరులపై ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మీ రాజకీయ ప్రస్థానంలో సంపాదించిన ఆస్తులకు ఆదాయ వనరులు ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పగలరా? ప్రజలకు జవాబు చెప్పాల్సింది పోయి ఇతరులపై ఆరోపణలు చేయడం ఎందుకు?” అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయంగా ఎదిగి, కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి ప్రజల మద్దతు పొందిన మీరు.. అదే కాంగ్రెస్ పార్టీ గురించి, మా నాయకుల గురించి మాట్లాడే ముందు మీ రాజకీయ గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోండి. కాంగ్రెస్ పార్టీ మీకు రాజకీయ వేదిక కల్పించిన విషయాన్ని మర్చిపోవద్దు” అని మరొకసారి గుర్తు చేశారు. తప్పుడు కేసులు పెట్టించేంత తప్పుడు మనుషులు మా నాయకులు కాదు. మా నాయకులపై, కాంగ్రెస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ రేగా కాంతారావు.. చూస్తూ ఊరుకోం. ప్రతి ఆరోపణకు రాజకీయంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా సమాధానం చెబుతాం, అని,హెచ్చరించారు. రాజకీయ విమర్శలకు మేము భయపడేది లేదు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి పై మంత్రులపై గానీ,ఎమ్మెల్యే పాయం, పై గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ, మాజీ ఎమ్మెల్యే రేగా, వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు” అని స్పష్టం చేశారు. చివరగా “రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు.. మాటల రాజకీయాలను కాదు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో,ఎవరు కేవలం రాజకీయ ఆరోపణలతో కాలం గడుపుతున్నారో ప్రజలకు స్పష్టంగా తెలుసు. ర్యాలీలు, వ్యక్తిగత విమర్శలతో ప్రజల తీర్పును మార్చలేరు” అని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

**ఏపీఎస్పీ 2 బెటాలియన్ డిఎస్పి ఎస్.మహబూబ్ బాషా**






**కర్నూలు :** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణలు పెంపొందేలా, జవాబుదారితనాన్ని కచ్చితంగా పాటించేలా తయారు చేయాలని ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా సూచించారు. మంగళవారం కర్నూలు మండలం సంతోష్ నగర్ సమ్సిద్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి 'విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత' (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెహమాన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డిఎస్పీ ఎస్. మహబూబ్ బాషా ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి స్కూల్లో విద్యార్థి నాయకత్వం ఏర్పాటు చేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఎలక్షన్లో ఎలా పాల్గొనాలి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో విద్యార్థి దశలోనే అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను చక్కగా నేర్పించడం అభినందనీయం అన్నారు.సమాజానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమని, నిరంతర అభ్యసనంతో నైపుణ్యాలను పెంపొందించుకుని నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇందులో భాగంగా స్కూల్ బాలుర విభాగంలో హెడ్ విద్యార్థి హర్షవర్ధన్ నాయక్, డిప్యూటీ హెడ్ చేతన్ హర్ష,బాలికల విభాగంలో విద్యార్థిని అప్సనాస్, డిప్యూటీ హెడ్ లైనిక, స్పోర్ట్స్ క్యాపిటల్ హెడ్ అక్షిత డిప్యూటీ హెడ్ జైసీ లను ఎన్నుకుని వారి చేత ముఖ్య అతిథి ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆదిత్య, మేనేజర్ ఖలందర్, వైస్ ప్రిన్సిపల్ గిరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండో రోజుకి చేరిన న్యాయవాదుల నిరాహార దీక్ష

**కర్నూలు జిల్లాలో శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం న్యాయవాదుల పోరాటం**

**కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పడి నిరసన చేపట్టారు**








**కర్నూలు :** కర్నూలు జిల్లాలలో శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం న్యాయవాదుల పోరాటం లోని భాగంగా నిరాహార దీక్ష రెండో రోజుకి చేరింది. మంగళవారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో ఐదు రోజులపాటు విధుల బహిష్కరణ లో , నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా "సర్క్యూట్ బెంచ్ వద్దు... హైకోర్టు బెంచ్ మాత్రమే కావాలి.." అంటూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరము ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి చంద్రుడు మాట్లాడుతూ కర్నూల్ లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ర్యాలీ సందర్భంగా ప్రజలకు వివరించినట్లు తెలిపారు. న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోనికి రావడంతో పాటు రాయలసీమ ప్రాంత ప్రజలకు న్యాయం పొందడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. న్యాయవాదు లందరూ కలిసి జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరము న్యాయవాదులు మానవహారం గా ఏర్పడి నిరసన తెలిపారు. కర్నూల్ లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. రెండో రోజు నిరాహార దీక్షలో ఎం ఆర్ కృష్ణ, ఆర్ నరసింహులు, ఎస్ పాపన్న, ఆర్ మహానంది, జి రామ గిరేంద్ర, బి కార్తీక్, విజయ కుమారి, వై అరుణ జ్యోతి, కే సుమలత, కె రాజ చంద్ర మోహన్, బి రామ నాయుడు, అబ్దుల్ కరీం, పి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి టి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏ రామసుబ్బారెడ్డి, కపిలేశ్వరయ్య, నాగేంద్రనాథ్, వై జయరాజ్, బీవీ రమణారెడ్డి, వి నాగలక్ష్మి దేవి, కే ఓంకార్, జోగయ్య శర్మ, షేక్ చాంద్ బాషా, దేవ్ పాల్, తో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహారదీక్షకు మద్దతు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు 500 కోట్ల రూపాయలు కేటాయించాలి

**పి రామచంద్రయ్య**





**కర్నూలు :** రాష్ట్ర సాంస్కృతిక శాఖకు ప్రతి సంవత్సరం 500 కోట్లు నిధులు కేటాయించి పేద కళాకారులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం నాడు వివిధ కళారూపాలతో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏపీ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శివ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కళాకారులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం మాధురి రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి కళాకారులను ఆదుకోవడానికి ప్రతి సంవత్సరం ఆ శాఖకు 500 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రుల మొదటి రాజధాని కర్నూలు జిల్లాలో కళాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో కళాక్షేత్రం లేకపోవడం బాధాకరమన్నారు రాయలసీమ జిల్లాల్లో ఉగ్గు కథలకు పెట్టింది పేరని గతంలో స్వాములు కళాకారులను ఆదరించే వారిని అయితే మారిన పరిస్థితులలో కళాకారులను ఆదరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కళాకారులు దైనందిన జీవితంలో అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు ఎన్నికల అప్పుడు మాట్లాడుతూ కళలు కళాకారుల కోసం కాదని ప్రజలను చైతన్య పరచడానికని ఉచిత ప్రసంగాలు చెప్పే రాజకీయ నాయకులు అధికారం చేపట్టిన తర్వాత కళాకారులకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదని అందులో భాగంగానే ఈరోజు ఆందోళన చేస్తున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు మంజూరు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం నంది నాటకోత్సవాలు నిర్వహించి ఏడాదిలో నిర్దిష్టమైన క్యాలెండర్ ను రూపొందించి కళారంగా అభివృద్ధికి పాటుపడాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పేద కళాకారులను గుర్తించి నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడంతో పాటు ప్రతి కళాకారుడికి మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని అదేవిధంగా ఉగాది పురస్కార ఎంపికలో పారదర్శకత నిజాయితీ ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల గురించి నిర్లక్ష్యం విడనాడి వారి అభ్యున్నతికి పాటుపడకపోతే ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆట పాట మాటలతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ప్రజలకు వివరించి కళాకారుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ప్రముఖ కళాకారుడు నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా, జానపద కళాకారుని మంజుల లు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, నాయకులు దప్పు మాణిక్యం, బద్రి, పెద్దమల్లి, అశోకు, జకరయ్య, మధు, సుంకన్న, కళాఖర్, కర్ణాకర్,కోలాటం మహిళలు మునెమ్మ, వరలక్ష్మి, జ్యోతిబాయ్, లక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు, బీసన్న, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, డ్రమ్స్ కళాకారులు శివ నాగరాజు తదితరుల బృందం పాల్గొని అనేక జానపదాలు విప్లవ గేయాలు ఆలపించి నిరసన తెలియజేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ సి సెక్షన్ సూపర్డెంట్ ఇంద్ర కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

# పత్తికొండ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి - ఏఐటీయూసీ




**పత్తికొండ :** గ్రామ పంచాయ తీ పారిశుధ్య కార్మిక సంఘం ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో మంగళవారం పత్తి కొండ గ్రామ పంచాయతీ ఈవోకి కార్మికు ల సమస్యలను పరిష్కరించాలని విన తి పత్రం ఇవ్వడం జరిగింది.పత్తికొండ గ్రామ పంచాయతీ లో ప్రజల ఆరోగ్యం కోసం,ఊరి పరిశుభ్రత కోసం పగలు, రాత్రి శ్రమిస్తున్నారు. గ్రామపంచాయతీలో చాలా సంవత్సరాల నుండి ఎలక్ట్రిషన్ , వాటర్ మెన్,పారిశుద్ధ్య కార్మికులుగా పని చేయుచున్నారు.కార్మికులు చాలి చాలని వేతనాలతో నిత్యవసర ధరలు భారీగా పెరిగడం వల్ల కుటుంబాలు గడ వక, పోషించుకోలేక ఆకలితో అలమటి స్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిమాండ్స్1)గ్రామపంచాయతీలో పం చాయతీ కార్మికులకు నెలకు కనీస వేత నం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలి.2)పంచాయతీ కార్మికుల వేతనాలు ఒకే విడతలో చెల్లిం చాలని,ప్రతి నెల 5వ తేదీ లోపు జీతా లు అందేలా శాశ్వత జీవో తీసుకురావా లి.3)కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐ సౌక ర్యం కల్పించి ఉచిత భీమ సౌకరం క ల్పించాలి.4) కార్మికులకు నెలకు మూ డు సెలవులు ఇవ్వాలి.5)గ్రామపంచా యతీలో పని చేసే కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోవడా నికి పక్క గృహాలను మంజూరు చేయా లి.ఈ డిమాండ్లను గ్రామపంచాయతీ పై అధికారులు ఇప్పటికైనా స్పందించి కా ర్మికుల న్యాయమైన సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ పత్తికొండ గ్రామ పంచాయతీ ఈవోకి వినతిపత్రం ఇవ్వ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్.కృష్ణ య్య,సిపిఐ మండల కార్యదర్శి యు కారుమంచి.ఏఐటీయూసీ తాలూకా అ ధ్యక్ష,కార్యదర్శులు జి.నెట్టికంఠయ్య.హె చ్.రంగన్న ఏఐటియుసి తాలూకా గౌర వ అధ్యక్షులు బి.మాదన్న ఏఐటీయూ సీ గ్రామపంచాయతీ కార్మికులు,ఉచ్చు రప్ప,నాగేష్,రామాంజిని.అంజి ,నరసిం హ,పెద్దవీరన్న,రామచంద్ర, రంగస్వామి బాలకృష్ణ,నాగవేణి రంగమ్మ తదితరు లు పాల్గొన్నారు

# పత్తికొండలోనే మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి

**కంబలపాడుకు తరలించాలనే ఎమ్మెల్యే నిర్ణయాన్ని వెంటనే వెనక్కితీసుకోవాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబిర్ భాష**



**పత్తికొండ :** పత్తికొండకు కే టాయించిన మహాత్మ జ్యోతిరావు గురు కుల పాఠశాలను పత్తికొండ పట్టణంలో నే ఏర్పాటు చేయాలని,దానిని మారు మూల గ్రామమైన కంబలపాడుకు తర లించాలనే నిర్ణయాన్ని ఎమ్మెల్యే కేఈ. శ్యాం కుమార్ వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డ య్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబి ర్ భాష డిమాండ్ చేశారు.మంగళవారం పత్తికొండ నాలుగు స్తంభాల కూడలిలో ఏఐఎస్ఎఫ్--ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశా లను పత్తికొండలోనే ఏర్పాటు చేయాల ని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్ర మం నిర్వహించారు.ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్దు అధ్యక్షతన జరిగిన కా ర్యక్రమానికి బి.గిడ్డయ్య,షాబిర్ భాష ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా10 మహాత్మ జ్యోతిరా వు గురుకుల పాఠశాలలు మంజూరు కాగా,కర్నూలు జిల్లాకు రెండు పాఠశాల లు కేటాయించారని తెలిపారు.అందు లో ఒకటి మంత్రాలయంలో బాలికల గు రుకుల పాఠశాలకు, మరొకటి పత్తికొండ కు బాలుర గురుకుల పాఠశాలకు కేటా యించారని చెప్పారు.అయితే పత్తికొండ కు కేటాయించిన మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను పత్తికొండ పట్ట ణంలో ఏర్పాటు చేయకుండా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ తన సొంత గ్రామమై న కంబలపాడుకు తరలించేందుకు ప్ర యత్నించడం అన్యాయమని వారు తీ వ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.సరైన రో డ్డు,రవాణా సౌకర్యాలు కూడా లేని మా రుమూల ప్రాంతానికి గురుకుల పాఠశా లను తరలిస్తే పత్తికొండ పట్టణంతో పా టు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును, ప్రజ ల అవసరాలను పక్కన పెట్టి సొంత రా జకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత నిర్ణ యాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమా త్రం సమంజసం కాదని వారు మండిప డ్డారు. పత్తికొండకు కేటాయించిన పాఠ శాలను పత్తికొండలోనే ఏర్పాటు చేయా లని, ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని హెచ్చ రించారు.పత్తికొండ ప్రజల హక్కును హ రిస్తే విద్యార్థి,యువజన సంఘాలు చూస్తూ ఊరుకోవని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించకపోతే ఈ అంశాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మ లుస్తామని,దశలవారీగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తా మని హెచ్చరించారు.పత్తికొండకు కేటా యించిన గురుకుల పాఠశాల పత్తికొండ లోనే ఏర్పాటు చేయాలి. కంబలపాడుకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చే యాలని వారు డిమాండ్ చేశారు.ఈకా ర్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్ ఏఐటీయూ సీ జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య.సిపి ఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లు శరత్.రంగస్వామి. వీరేష్,కౌలు రైతు సంఘం జిల్లాకార్యదర్శి తిమ్మయ్య మం డల సహాయ కార్యదర్శులు పెద్ద ఈర న్న.గిడ్డయ్య గౌడు రైతు సంఘం నాయ కులు సురేంద్రకుమార్ ఏఐటీయూసీ ని యోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య ఏఐవైఎఫ్ నాయకులు పెద్దయ్య ,ఉపేం. ద్ర ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ ప్ర జా సంఘాల నాయకులు మాదన్న, ఉ రుకుందు,నరసింహులు,ఉచ్చన్న, ఏఐ ఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో కర్నూలు క్రీడాకారుల ప్రతిభ.




**కర్నూలు :** న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నందు ఆగస్టు నెల 21 22 23 తేదీలలో రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలను నిర్వహి ంచడం జరిగింది. ఈ పోటీలలో కర్నూలు జిల్లా టైక్వాండో క్రీడాకారులు పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. కర్నూలు జిల్లా స్పోర్ట్ టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా నుండి 36 మంది క్రీడాకారులు సబ్ జూనియర్ క్యా డేట్ జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో పాల్గొని 2 గోల్డ్ మెడల్స్ 4 సిల్వర్ మెడల్స్ 12 బ్రాంచ్ మెడల్ ను కైవసం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు అచ్చం నాయుడు కార్యదర్శి వేణుగోపాల్ తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి టీం కోచ్ శ్రీనివాసులు మేనేజర్లు సోమేశ్వరి, మనోజ్, మోహన్ లు పాల్గొన్నారు.

## వడ్డే శ్రీనివాసులుకు జాతీయ స్థాయి ఉత్తమ ఫొటో గ్రాఫర్ అవార్డు ప్రదానం




**కర్నూలు :** కర్నూలు ఫొటోగ్రాఫర్ వడ్డీ శ్రీనివాసులుకు జాతీయ స్థాయి ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డును సీఆర్ మీడియా ఆఫ్ ఏపీ అండ్ ఏపీ స్టేట్ క్రియేటివిటీ,కల్చరల్ కమిషన్ చైర్మన్ ఆలపాటి సురేష్ ప్రదానం చేశారు. మంగళవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఏపీపీజేఏ) జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫొటో కాంపిటీషన్లో కర్నూలులో సాక్షి ఫొటోగ్రాఫర్ గా పని చేస్తున్న వడ్డే శ్రీనివాసులు అచీవ్మెంట్ విభాగంలో ఉత్తమ ఫొటోగ్రాపర్ గా నిలువడంతో అతనికి ముఖ్య అతిథులు సీఆర్ మీడియా ఆఫ్ అకాడెమీ చైర్మన్ ఆలపాటి సురేష్, సీఈఓ ఆర్.మల్లికార్జున రావు, ఎజేయూ జనరల్ సెక్రటరీ డి.సోమసుందర్ ప్రదానం చేశారు. ఏపీతోపాటు కశ్మీర్, ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 110 మంది ఫొటోగ్రాఫర్లలో వడ్డే. శ్రీనివాసులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా ఎంపిక కావడం, అవార్డును అందుకోవడంపై పలువురు సీనియర??పటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీలే తొలి అడుగు



**ఆళ్లగడ్డ :** చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీలే తొలి అడుగు అని సూపర్వైజర్లు దస్తగిరమ్మ, పార్వతి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. మొదటి విడతలో ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు, రెండో విడతలో ఈనెల 22, 24,25 తేదీలలో మొత్తం ఆరు రోజులపాటు శిక్షణ జరిగింది. చివరి రోజు మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ ఆటపాటల ద్వారా విద్యను అందించడం వల్ల పిల్లలకు చదువు సులువుగా అర్థమవుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలల హాజరు శాతం పెంచడంతో పాటు వారి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు సూచించారు. అంగన్వాడీ టీచర్లు శిక్షణలో డిఆర్పిల ద్వారా నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పాటించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు క్రమశిక్షణ కేంద్రాలుగా, ఆటపాటలతో వారికి విద్యాబోధన చేసే కేంద్రాలుగా ఉండాలన్నారు.

## ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో

**ఫోటో రైట్ అప్ ఓటర్ జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో**



**ఆళ్లగడ్డ :** స్థానిక ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ మండలంలోని గ్రామపంచాయతీలలో మంగళవారం బీసీ, ఎస్సీ, ఎస్టీల వారిగా ఓటర్ జాబితాను ఎంపీడీవో నూర్జహాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఓటరు జాబితా విడుదల చేసినట్టు తెలిపారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో జాబితాను ప్రచురణ చేసామన్నారు. మండలంలో 168 వార్డులు ఉన్నాయన్నారు. ఈనెల 26 నుంచి 28 వరకు అభ్యంతరాలు స్వీకరించినన్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈనెల 29 నుంచి వచ్చే నెల రెండు వరకు ఎంక్వయిరీ ఉంటుందన్నారు. వచ్చే నెల ఏడవ తేదీన తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాఘవేంద్ర రాజు , ఎస్జిఎస్ డబ్ల్యూ అధికారి సరళ, రాఘవేంద్ర రెడ్డి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## 28 న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

**జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు**




**కర్నూలు :** ఈ నెల 28వ తేదీన నుండి ఉమ్మడి జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు బొల్లవరం రామాంజనేయులు తెలిపారు. మంగళవారం స్థానిక కర్నూల్ అవుట్డోర్ స్టేడియం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని కబడ్డీ బాల బాలికలు, వాలీబాల్ బాలురు, హ్యాండ్ బాల్ (బి క్యాంప్) లో బాల, బాలికలకు, పికిల్ బాల్ స్టేడియంలో (పురుషులు మాత్రమే)ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పోటీల యందు మంచి ప్రతిభా కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు .కప్పులు, మెడల్స్,బహుకరించబడును ఆయన తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మీ జట్టు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ప్రవేశ రుసుము ఉచితం, ఇతర వివరాలకు అధ్యక్షులు జిల్లా ఒలంపిక్ సంఘం నెంబర్ ను 9393827585 సంప్రదించగలరు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
బుధవారం 26 - 08 - 2026

# అమరావతిలో ప్రపంచంలోనే ఎత్తైన ఫెర్రిస్ వీల్ 'అమరావతి ఐ' కోసం మళ్లీ టెండర్లు

**అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా 'అమరావతి ఐ' నిర్మాణం**

**సీఎం చంద్రబాబు సూచనతో ప్రాజెక్టుకు శ్రీకారం**

**వాణిజ్య సముదాయాల స్థలం పెంపు**

**కొత్తగా టెండర్ల ఆహ్వానం**

**'అమరావతి ఐ' కోసం మళ్లీ టెండర్లు**



'అమరావతి ఐ' కోసం మళ్లీ టెండర్లురాజధాని అమరావతిలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 'ఫెర్రిస్ వీల్'ను నిర్మించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు దీనికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దీని నిర్మాణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) తాజాగా మళ్లీ టెండర్లను ఆహ్వానించింది. పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ కట్టడాన్ని అద్భుతంగా తీర్చిదిద్దనున్నారు.లండన్ ఐ స్ఫూర్తితో : రాజధానిలోని కృష్ణా నది ఒడ్డున ఈ భారీ ఫెర్రిస్ వీల్‌ను నిర్మించనున్నారు. బ్రిటన్ రాజధాని లండన్‌లో థేమ్స్ నది తీరాన ఉన్న 'లండన్ ఐ' స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. అందుకే దీనికి 'అమరావతి ఐ' అని నామకరణం చేశారు. లండన్ ఐ ఎత్తు 120 మీటర్లు. అయితే మన అమరావతి ఐ ఎత్తును మొదట 139 మీటర్లుగా ప్రతిపాదించారు. భవిష్యత్తులో ఇది రాజధాని నగరానికే ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.వాణిజ్య స్థలం పెంపు : ఫెర్రిస్ వీల్ నిర్మాణం కోసం గతంలోనే ఏజీఐసీఎల్ టెండర్లు పిలిచింది. వీల్ కోసం 5 ఎకరాలు, కమర్షియల్ (వాణిజ్య) అవసరాలకు ఒక ఎకరం ఇస్తామని ప్రకటించింది. కానీ ఆ టెండర్లకు స్పందన రాలేదు. అమరావతి ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ క్రమంలో వాణిజ్య అవసరాలకు కేవలం ఒక ఎకరం ఇస్తే, ప్రాజెక్టు లాభదాయకంగా ఉండదని ప్రీ బిడ్ మీటింగ్‌లో నిర్మాణ సంస్థలు తెలిపాయి. వాణిజ్య స్థలాన్ని మరింత పెంచాలని కోరాయి. వారి వినతుల నేపథ్యంలో నిబంధనలు సవరించి ఏజీఐసీఎల్ తాజాగా మళ్లీ టెండర్లు పిలిచింది.ప్రపంచ రికార్డును బద్దలు కొట్టేలా : ప్రస్తుతం దుబాయ్‌లోని 'ఎయిన్ దుబాయ్' ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఫెర్రిస్ వీల్. దీని ఎత్తు 250 మీటర్లు. అందులో 48 కాప్స్యూల్స్ ఉంటాయి. ఒకేసారి 1,750 మంది అందులో కూర్చోవచ్చు. ఆ తర్వాత అమెరికాలోని లాస్ వెగాస్?లోని హై రోలర్ (167.6 మీటర్లు), సింగపూర్ ఫ్లయర్ (165 మీటర్లు) ఉన్నాయి. అయితే, అమరావతి ఐని ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని సీఎం చంద్రబాబు సూచించారు. అందుకే 250 మీటర్ల కంటే ఎత్తుగా నిర్మించేందుకు ఎవరైనా ముందుకొస్తే అవకాశం ఇచ్చేలా తాజా టెండర్లు రూపొందించారు.ఎత్తును బట్టి స్థలాల కేటాయింపు తాజా టెండర్ల ప్రకారం, ఎత్తును బట్టి మూడు క్యాటగిరీలుగా ప్రాజెక్టును విభజించారు. వీల్ నిర్మాణానికి గ్రీన్ జోన్‌లో 5 ఎకరాలు ఉమ్మడిగా కేటాయిస్తారు.128-175 మీటర్ల ఎత్తు ఉంటే వాణిజ్య అవసరాలకు ఒక ఎకరం ఇస్తారు.175-200 మీటర్ల ఎత్తు ఉంటే కమర్షియల్ స్థలాన్ని 3 ఎకరాలకు పెంచుతారు.200-250 మీటర్లకు 4 ఎకరాలు కేటాయిస్తారు.ఒకవేళ 250 మీటర్ల కంటే ఎత్తు నిర్మిస్తే 5 ఎకరాల కమర్షియల్ స్థలం ఇస్తారు.కానీ, ఫెర్రిస్ వీల్ కనీస ఎత్తు 139 మీటర్లు, వ్యాసం 128 మీటర్ల కంటే తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తక్కువ కోట్ చేస్తే బిడ్‌ను తిరస్కరిస్తారు.నిర్మాణ గడువులు ఇలా వీల్ వ్యాసాన్ని బట్టి నిర్మాణ గడువును కూడా అధికారులు నిర్ణయించారు. 128 మీటర్ల వ్యాసం ఉంటే 12 నెలలు, 128 నుంచి 175 మీటర్లకు 15 నెలలు గడువు ఇచ్చారు. 175-200 మీటర్లకు 18 నెలలు, 200 మీటర్లు దాటితే రెండేళ్ల (24 నెలలు) గడువు ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు బిడ్ల దాఖలు గడువు ఈ నెల 27వ తేదీతో ముగుస్తుంది. మొదట ప్రతిపాదించిన 139 మీటర్ల వీల్‌లో 28 ఏసీ కాప్స్యూల్స్ ఉంటాయి. ఒక్కో దానిలో 20 మంది చొప్పున ప్రయాణించే వీలుంటుంది.

# దివ్యాంగులకు కొనసాగించొచ్చు కల్యాణ లక్ష్మీ పథకాల స్టేపై ప్రభుత్వానికి స్వల్ప ఊరట

**కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల విధించిన స్టే పై హైకోర్టులో కొనసాగిన విచారణ**

**దివ్యాంగులకు పథకాలను కొనసాగించవచ్చన్న న్యాయస్థానం . కౌంటర్ దాఖలుకు మరింత గడువు కోరిన ఏఏజీ. కల్యాణ లక్ష్మీ పై హైకోర్టు విచారణ**




కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ ఎన్.విశ్రవణ్‌కుమార్ మరోసారి విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. దివ్యాంగ యువతులకు ఈ పథకాల కింద పెళ్లి కానుకగా ఇచ్చే డబ్బులను కొనసాగించొచ్చని హైకోర్టు పేర్కొంది. మరోవైపు ఈ పథకాలపై సింగిల్ జడ్జి స్టే విధించడపై ప్రభుత్వం అప్పీలుకు వెళ్లింది. బాల్య వివాహాలను అరికట్టి నిరుపేద యువతులకు పెళ్లికానుకగా డబ్బులు ఇచ్చే పథకాలపై స్టే విధించడాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. దీనివల్ల నిరుపేద యువతులకు అన్యాయం జరుగుతోందంటూ అప్పీలులో పేర్కొంది. ఈ అప్పీలు పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది.అసలైన లబ్ధిదారులకు నష్టం అంతకుముందు ఈ పథకాలపై మరోసారి విచారణ జరిగింది. దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన చట్టం కింద ఈ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొనడంతో ఈ మేరకు మినహాయింపునిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా వాటిపై యథాతథంగా స్టే కొనసాగనుంది. సంక్షేమ పథకాల కోసం ప్రజాధనం ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్ల అసలైన లబ్ధిదారులు చాలా మంది నష్టపోతున్నారంటూ గత విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.కౌంటర్‌కు మరికొంత గడువు కావాలి పలు అభివృద్ధి పనుల్లో భూమి కోల్పోయిన బాధితులకు డబ్బులు ఇవ్వకపోవడంతో వాళ్లు కోర్టులను ఆశ్రయిస్తున్నారని, ఉచితాలకు డబ్బులన్నీ మళ్లించడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్న న్యాయస్థానం భూపరిహారం చెల్లింపులకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో దాఖలు చేయాలని గత విచారణ సందర్భంగా ఏఏజీని హైకోర్టు ఆదేశించింది. భూపరిహానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి మరికొంత గడువు కావాలని ఏఏజీ హైకోర్టును కోరారు.యాచిస్తున్న చిన్నారులకు సేవ చేయొచ్చు కదా భూపరిహారానికి సంబంధించి మరో రెండు ఇంప్లీడ్ పిటీషన్లు దాఖలయ్యాయి. భూపరిహారం అందలేదని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. చెక్కులు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ మరో ఎమ్మెల్యే కూడా పిటిషన్ వేశాడు. సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ఏ చట్టం కింద పంపిణీ చేస్తాడని హైకోర్టు ప్రశ్నించింది. ఇలా పంపిణీ చేయడమే రాజకీయాలకు కారణమవుతోందన్నారు.ప్రజాప్రతినిధులు సేవ చేయాలనుకుంటే ఎంతో మంది నిరుపేద మహిళలున్నారని, సిగ్నళ్ల వద్ద చాలా మంది చిన్నారులు యాచిస్తున్నారని వాళ్లకు ఆధార్ కార్డులు కూడా లేవని ధర్మాసనం ప్రస్తావించింది. భూపరిహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

# స్పెషల్ టెట్ షెడ్యూల్ ఇదే నేటి నుంచే దరఖాస్తులు స్వీకరణ

**ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ విడుదల నోటిఫికేషన్ వివరాలు ఎక్స్‌లో షేర్ చేసిన మంత్రి లోకేశ్ టీచర్లు టెట్ అర్హత పూర్తి చేసుకునేందుకు ప్రత్యేక అవకాశం , టెట్ అభ్యర్థులకు లోకేశ్ సలహా**



సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 24 వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశం కల్పించింది. హాల్‌టికెట్లను అక్టోబర్ 5 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 11 నుంచి 21 వరకు పరీక్షలు రెండు విడతలుగా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఉంటాయి. ప్రాథమిక 'కీ'ని అక్టోబర్ 24న విడుదల చేస్తారు. నవంబర్ 1 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 10న తుది కీ విడుదల చేస్తారు. టెట్ ఫలితాలను నవంబరు 15న వెల్లడిస్తామని కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని ఉపాధ్యాయుల వినతుల మేరకు ప్రభుత్వం ఈ ప్రకటన ఇచ్చింది.ప్రత్యక్ష నియామకాలకు ప్రత్యేక టెట్ పనికిరాదు : ప్రత్యేక టెట్‌లో అర్హత సాధించినవారు భవిష్యత్తులో నిర్వహించే ఏ ప్రత్యక్ష నియామక ప్రక్రియకు హాజరుకాకూడదని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.'డీఈడీ, బీఈడీ అర్హతలతో నియమితులైన ఎస్జీటీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లు, టీజీటీ, భాషా పండితులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేపర్-2 పరీక్ష రాయాల్సి ఉంటుంది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు సంబంధిత సబ్జెక్టులో పేపర్-2 పరీక్ష రాయాలి. టెట్ అర్హత మార్కుల్లో ఎలాంటి మార్పుల్లేవు' అని తెలిపింది.ఎక్స్‌లో షేర్ చేసిన మంత్రి లోకేశ్: స్పెషల్ టెట్ నోటిఫికేషన్ వివరాలను విద్యా శాఖ మంత్రి లోకేశ్ ఎక్స్‌లో షేర్ చేశారు. ఇందులో నోటిఫి ేకషన్, దరఖా స్తు ప్రక్రియ, పరీక్ష తేదీలతో సహా పూర్తి వివరాలు ఉన్నాయి. ఇప్పటివరకు టెట్ రాయనటువంటి లేదా రాసినా అర్హత సాధించని ఉపా ధ్యాయులు ఇప్పుడు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.అక్టోబర్ 11-21 మధ్య పరీక్షలు విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'స్పెషల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్' నిర్వహిస్తుండటం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు టెట్‌లో అర్హత సాధించి, ఆత్మవిశ్వాసంతో తమ వృత్తిపరమైన ప్రయాణాన్ని కొనసాగించడానికి ఇది ఒక గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు అర్హులైన ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, మాక్ టెస్ట్‌ల ద్వారా పరీక్షకు సిద్ధం కావాలని మంత్రి లోకేశ్ కోరారు. ఈ స్పెషల్ టెట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు, మార్గదర్శకాల కోసం అనే అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి, ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన విద్యకు బలమైన పునాది వేయడానికి అందరూ కలిసి పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

# తెలంగాణలో విస్తారంగా వర్షాలు.. నిండుతున్న ప్రాజెక్టులు



అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, పలు ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన ఈ వర్షాలు రైతుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. మరోవైపు, భారీ వర్షాల కారణంగా సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.గడిచిన 24 గంటల్లో మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది.ఈ వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు నిండుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్టానికి (1,405 అడుగులు) చేరువ కాగా, ప్రస్తుతం నీటిమట్టం 1,401 అడుగులకు చేరింది. శ్రీరామ్ సాగర్ జలాశయంలో నీటిమట్టం 44 టీఎంసీలు దాటింది. కొత్తగూడెం జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తుండటంతో 17 గేట్లు ఎత్తి 74,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌కు వరద పోటెత్తడంతో 85 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు.మరోవైపు, భారీ వర్షాల కారణంగా ఇల్లందు, మణుగూరులోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వరద నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. కాగా, రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు (ఆగస్టు 28 వరకు) తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు 26 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడ్డ కేఆర్ఎంబీ సమావేశం

**హైదరాబాద్ జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ**

**కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ అధ్యక్షతన సమావేశం**

**శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చ**

**రెండు రాష్ట్రాల నీటి అవసరాలపై జలసౌధలో చర్చ**




ఉమ్మడి జలశయాల్లోని నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయానికి రాలేదు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటికి మాత్రమే పరిమితం కావాలని నిర్ణయించారు. ఏడాది వరకు రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు భేటీ అయి చర్చించనున్నారు. వాటాలు, నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తిపై రెండు రాష్ట్రాలు సమావేశంలో భిన్న వాదనలు వినిపించాయి. సమగ్ర ప్రతిపాదనలతో రావాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సభ్య కార్యదర్శి సూచించారు.సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదు : హైదరాబాద్ జలసౌధ వేదికగా జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం సుదీర్ఘంగా వాడివేడిగా సాగింది. కేఆర్ఎంబీ సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి పాల్గొన్నారు. ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున్ సాగర్‌లో అందుబాటులో ఉన్న నీరు రెండు రాష్ట్రాల అవసరాలపై భేటీలో చర్చించారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నందున సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదని, తాగునీటి అవసరాల కోసం ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నిర్ణయించారు.నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడ్డ కేఆర్ఎంబీ సమావేశం 50 టీఎంసీలు ఇవ్వాలి గతంలో కొనసాగిన ఒప్పందం ప్రకారం 66, 34 నిష్పత్తిలో నీరివ్వాలని ఏపీ కోరింది. తాగునీటి అవసరాలు అయినందున వాటాలతో సంబంధం లేకుండా చెరిసగం నీరివ్వాలని తెలంగాణ ప్రతిపాదించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బోర్డుకు సమర్పించిన నీటి అవసరాల ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి కోసం అక్టోబర్ నెలాఖరు వరకు తమకు 47 టీఎంసీల నీరు ఇవ్వాలని ఏపీ కోరింది. 2027 ఆగస్టు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం 50 టీఎంసీలు ఇవ్వాలని తెలంగాణ కోరింది.దిగువకు నీరు వదులుతోంది తెలంగాణలోని కృష్ణా బేసిన్ ఉన్న హైదరాబాద్ సహా జిల్లాల్లోని రెండు కోట్ల మంది తాగునీటి కోసం వచ్చే ఆగస్టు వరకు 50 టీఎంసీలు అడిగితే అంతకంటె చాలా తక్కువ మంది ఉన్న ప్రాంతానికి అక్టోబర్ వరకే 47 టీఎంసీలు ఎలా అడుగుతారని తెలంగాణ ఈఎన్సీ అభ్యంతరం వ్యకం చేశారు. ఆ నీరంతా ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. మార్గమధ్యలో తమకు చాలా జలశయాలు, చెరువులు ఉన్నాయని, వాటిని నింపుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. అటు తెలంగాణ శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీరు వదులుతోందని ఏపీ అభ్యంతరం తెలిపింది.రెండు రాష్ట్రాల భిన్నమైన వాదనలు నాగార్జున్ సాగర్‌పై ఆధారపడి తాగునీటి అవసరాలు ఉన్నాయని శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సాగర్ లోకి నీరు వెళ్తోందని తెలంగాణ ఈఎన్సీ తెలిపారు. అయనా ఏపీ కూడా విద్యుత్ ఉత్పత్తి చేసి మరో బేసిన్ కు తరలిస్తోందని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఇప్పటికే ఎక్కువ నీటిని తీసుకెళ్తున్నారని, 19 టీఎంసీలకు మించి తీసుకెళ్లడానికి వీల్లేదని తెలంగాణ ఈఎన్సీ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి తాము ప్రతిపాదించిన 22 టీఎంసీలు ఇస్తే సరిపోతుందని ఏపీ ఈఎన్సీ అన్నారు. బోర్డు సమావేశం ఏర్పాటు చేసి అందులో ఓ దశలో ఏపీ ప్రతిపాదించింది. రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించిన నేపథ్యంలో వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమై తాగునీటి అవసరాలపై చర్చించాలని నిర్ణయించారు."నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటి వాటాలపై చర్చ జరిగింది. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి కోసం మాత్రమే నీటిని వాడుకోవాలని త్రిసభ్య కమిటీలో నిర్ణయించారు. తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పాం. ఏపీ పోతిరెడ్డిపాటు నుంచి ఎక్కువ నీరు వాడుకొందని ఫిర్యాదు చేశాం. సెప్టెంబర్ 4వ తేదీన తాగునీటి అవసరాలపై మాత్రమే చర్చ ఉంటుంది. భవిష్యత్‌లో ప్రవాహాలు వస్తే తదుపరి ఆలోచిస్తాం" రమేశ్ బాబు, తెలంగాణ ఈఎన్‌సీ కేఆర్ఎంబీ సూచన ఎల్‌నినో ప్రభావం ఉన్నందున ఏడాదికి సరిపడా తాగునీటి అవసరాల సమగ్ర వివరాలతో తదుపరి సమావేశానికి రావాలని రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సూచించారు. బోర్డుకు రాష్ట్రాలు ఇవ్వాల్సిన నిధుల అంశం కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

# ఏడాది తర్వాత ఎస్ఎల్‌బీసీ పనుల్లో కదలిక.. అత్యంత ప్రమాదకర దశ పూర్తి



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. గతేడాది ఎనిమిది మంది కార్మికుల మృతికి కారణమైన అత్యంత ప్రమాదకరమైన షీర్ జోన్‌ను ఇంజినీర్లు విజయవంతంగా అధిగమించారు. దీంతో ఏడాదికి పైగా నిలిచిపోయిన పనులు ఇకపై వేగంగా ముందుకు సాగుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.నల్లమల కొండల్లోని బలహీనమైన రాతి పొరలతో కూడిన ఈ షీర్ జోన్‌లోనే 2025 ఫిబ్రవరిలో సొరంగం కూలి టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) కూడా శిథిలాల కింద చిక్కుకుపోయింది. అప్పటి నుంచి పనులు నిలిచిపోయాయి. ఈ సవాలును అధిగమించేందుకు నిపుణులు అసలు మార్గాన్ని పక్కనపెట్టి, దానికి ఎడమవైపుగా కొత్త అలైన్‌మెంట్‌లో పనులు ప్రారంభించారు. టీబీఎంకు బదులుగా సురక్షితమైన డ్రిల్ అండ్ బ్లాస్ట్ పద్ధతిని ఎంచుకున్నారు. దీంతో ప్రమాదకర షీర్ జోన్ వెడల్పు 50 మీటర్ల నుంచి 10-14 మీటర్లకు తగ్గింది.ఈ చిన్న భాగాన్ని దాటేందుకు సుమారు నెల రోజుల పాటు నిపుణులు అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. షీర్ జోన్‌లోకి ప్రవేశించే ముందు రాతి పొరల్లోకి స్టీల్ పైపులు పంపి గ్రౌటింగ్ చేసి పైకప్పు, గోడలను బలోపేతం చేశారు. చిన్న చిన్న భాగాలుగా పేలుళ్లు జరుపుతూ, వెంటనే రాక్ బోల్టులు, స్టీల్ గిర్డర్లతో పటిష్ఠం చేస్తూ ముందుకు సాగారు. కొత్త మార్గంలో ఇప్పటివరకు దాదాపు 150 మీటర్ల తవ్వకం పూర్తయింది."ప్రమాదకరమైన షీర్ జోన్‌ను దాటిన తర్వాత మాలో నమ్మకం పెరిగింది. ఇక నుంచి పనులు వేగంగా సాగుతాయి" అని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన టన్నెలింగ్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా తెలిపారు. జైప్రకాష్ అసోసియేట్స్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్ సతి మాట్లాడుతూ, "గతంలో భయం, ఆందోళన ఉండేవి. ఇప్పుడు ఆ భయం తొలగిపోయి పూర్తి నమ్మకం వచ్చింది" అన్నారు.ఈ కీలక అడ్డంకిని దాటడంతో, దక్షిణ తెలంగాణలోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పనులు ఇక వేగవంతం అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ కొత్త మార్గాన్ని పాత అలైన్‌మెంట్‌కు అనుసంధానించి పనులు కొనసాగిస్తారు.

# ఓటర్లకు 'సర్' నోటీసులు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు విచారణ

**ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం**

**అప్పీల్ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు**

**నోటీసులు, ఓటర్ల విచారణపై కీలక మార్గదర్శకాలు**

ప్రత్యేక సమగ్ర సవరణలో ఓటర్లకు నోటీసులు జారీ సెప్టెంబర్ 20 వరకు ఎన్నికల అధికారులు విచారణ చేపట్టనున్నారు. నోటీసుల జనరేషన్, ప్రింటింగ్ ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి కానుంది. ఈ మేరకు నోటీసుల షెడ్యూల్, ముద్రణ, పంపిణీ, ఓటర్ల విచారణపై సీఈవో కార్యాలయం తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా ఏర్పాట్లు సర్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వారీగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో నోటీసులు అందుకునే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు ఈఆర్వో, బీఎల్‌వోలకు సంబంధిత సూచనలను పాటించాలంటూ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా తెలియజేశారు. మార్గదర్శకాల్లోని ముఖ్యాంశాలను ఓటర్లకు స్పష్టంగా వివరించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.ఓటర్లకు గడువు అడిగే అవకాశం ఓటర్ల విచారణ తేదీకి 48 గంటల్లోపే స్లిప్‌లను ముద్రించి బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేసి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. నోటీసులు ఎందుకు జారీ చేశారు విచారణకు ఏ తేదీన, ఎక్కడ హాజరు కావాలి ధ్రువపత్రాలు ఏం తీసుకురావాలి తదితర వివరాలను ఓటర్లకు బీఎల్‌వోలు స్పష్టంగా వివరించాలి. ఓటర్లు తమ ధ్రువపత్రాలను 3 వేదికల ద్వారా సమర్పించవచ్చు. ఓటరు పోర్టల్, బీఎల్‌వో యాప్, విచారణ సమయంలో నేరుగా హాజరై ఇవ్వొచ్చు.ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం నోటీసులు అందుకునే ఓటర్లు నేరుగా హాజరయ్యారా లేదా అని ఎన్నికల అధికారులు ధ్రువీకరించుకోవాలి. ఓటరుకు వివరణ ఇవ్వడానికి, ధ్రువపత్రాలను సమర్పించడానికి గడువు అడిగితే ఇవ్వాలి. ఓటర్ల తుది జాబితా ప్రకటన నాటికి నోటీసులు అందుకునే ఓటర్లపై స్పష్టమైన అవగాహన ఉండాలి. నోటీసులు అందుకునే ఓటర్లు సమర్పించే ధ్రువపత్రాలను సంబంధిత శాఖకు డీఈవోలు పంపించి ధ్రువీకరించుకోవాలి.ఈఆర్వో సంతృప్తి చెందకపోతే ఓటు తొలగింపు : అన్-మ్యాపింగ్, పేరు, వయసులో దోషాలు మినహాయించి ఓటర్ల ధ్రువపత్రాలను ఈఆర్వోలు డీఈవోలకు పంపించాలి. జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ పత్రాలనే అప్‌లోడ్ చేసేలా చూడాలి. సమర్పించే పత్రాలతో ఈఆర్వో సంతృప్తి చెందకపోతే వెంటనే ఆ నిర్ణయాన్ని ఓటరుకు తెలియజేసి అదే సమాచారాన్ని ఫారమ్-7 ద్వారా అప్‌లోడ్ చేయాలి. దీన్ని గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయాల్లోనే విచారణ చేపట్టి సంబంధిత ప్రదేశం వివరాలను ఓటర్లకు తెలియజేయాలి. అప్పీల్ విచారణ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఓటర్లు సమర్పించిన పత్రాలు, సమాచారంతో ఈఆర్వో సంతృప్తి చెందని కేసుల్లో మాత్రమే ఓటును తొలగిస్తున్నట్లు తెలపాలి.తొలగించిన ఓటర్ల వివరాలు చదివి వినిపించాలి : సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ముసాయిదా జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను గ్రామ సభల్లో చదివి వినిపించాలని అధికారులకు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం ఇచ్చినప్పటికీ ఏదైనా కారణంతో ముసాయిదా జాబితాలో ఓటు రాకపోతే వాటిని పరిశీలించాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణల విధానం, అవసరమైన డాక్యుమెంట్లపై గ్రామ, వార్డు సభల్లో అవగాహన కల్పించాలని సీఈవో తెలిపారు. నోటీసుల జారీ వేగం పెంచాలన్నారు. వివరణ ఇవ్వాల్సిన సమయం, ప్రాంతం నోటీసులో స్పష్టంగా ఉండాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.నోటీసులు



వచ్చిన నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని తెలిపారు. రాజకీయ పార్టీలతో ప్రతీ వారం సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని అంశాలను గ్రామ, వార్డు సభల్లో చర్చించి బీఎల్‌వో వాటిని నోట్ చేసుకోవాలన్నారు. ఓటర్లలో విశ్వాసాన్ని పెంచి ఎన్నికల ప్రక్రియపై మరింత విశ్వసనీయతను తీసుకురావాలని సీఈవో కోరారు. అదనపు సీఈవో వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో విషాదం: అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్య



హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. శీతల్ (32) అనే వివాహిత తాను నివసిస్తున్న అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-6లోని పంచవటి అపార్ట్‌మెంట్స్‌లో శీతల్ తన భర్త పురుషోత్తమన్, అత్తమామలతో కలిసి నివసిస్తున్నారు. పురుషోత్తమన్ ఎస్‌బీఐలో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కేరళలోని కన్నూరుకు చెందిన శీతల్‌కు ఆరేళ్ల క్రితం వివాహం కాగా, వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో శీతల్ టెర్రస్ పైకి వెళ్లే మెట్లపై సుమారు 10 నిమిషాల పాటు కూర్చున్నారు. ఆ తర్వాత ఒక్కసారిగా పైకి వెళ్లి అపార్ట్‌మెంట్ ఆవరణలోకి దూకడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.శీతల్ కొంతకాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్నారని, అందుకు సంబంధించి మందులు కూడా వాడుతున్నారని ఆమె భర్త, కేరళలో ఉన్న సోదరుడు తమకు తెలిపినట్లు ఎస్సై శశిధర్ వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. శీతల్ మరణవార్తను కేరళలోని ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..







చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.

కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

**ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి**

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్‌ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళు __).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

**పిప్పలి ప్రయోజనాలు**

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

**సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు**

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..**

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

**ఎలా తినాలి?**

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## రాత్రిపూట 'డార్క్ చాక్లెట్' తింటే మంచిదేనా

### అధ్యయనాలు ఏం చెప్తున్నాయంటే!
### డార్క్ చాక్లెట్‌తో ఆరోగ్య ప్రయోజనాలు
### రాత్రిపూట తినడం మంచిదా, కాదా?



చాక్లెట్లను చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ చాలా ఇష్టంగా తింటారు. అన్ని రకాల చాక్లెట్స్‌తో పోలిస్తే, డార్క్ చాక్లెట్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, మధుమేహం నియంత్రణ, రక్తపోటు తగ్గడం, మెదడు పనితీరు మెరుగుపడటం, ఒత్తిడి తగ్గడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.ఇది చర్మ సంరక్షణకు కూడా సహాయపడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇందులో ఫ్లేవనాయిడ్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి, అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. మరోవైపు వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యాంటీఆక్సిడెంట్లు :** డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్లు అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా రాత్రిపూట శరీర కణాల పునరుద్ధరణకు తోడ్పడతాయని వివరిస్తున్నారు. డార్క్ చాక్లెట్ అలసటను తగ్గించడంలో సహాయపడతాయని, మెదడు ఆరోగ్యం, జీవన నాణ్యతలో మెరుగుదలకు దారితీస్తుందని నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చంటున్న వైద్యులు!

**మెరుగైన మానసిక స్థితి :** డార్క్ చాక్లెట్ 'ఫీల్-గుడ్' రసాయనాలైన సెరోటోనిన్, ఎండార్ఫిన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెదడును ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా ఇందులో ఉండే పాలీఫెనాల్స్ అనేవి కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని, దీంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు.

**నిద్రకు భంగం :** డార్క్ చాక్లెట్‌లో సహజంగా కెఫిన్, థియోబ్రోమిన్ అనే ఉద్దీపనలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కెఫిన్‌కు సున్నితత్వం ఉన్నవారు పడుకునే ముందు ఇవి తింటే ఆలస్యంగా నిద్ర పట్టడం లేదా నిద్ర నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే డార్క్ చాక్లెట్‌ను అతిగా తినకుండా దీని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.


**జీర్ణ సమస్యలు :** కొంతమందికి కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ లేదా గుండెల్లో మంటను ప్రేరేపించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిద్ర పోవడానికి ముందు ఇవి తింటే ఇలాంటి సమస్యలు రావొచ్చని హెచ్చరిస్తున్నారు. చాక్లెట్‌ను భోజనం తర్వాత తీసుకోవడం వల్ల అన్నవాహిక సమస్యలున్న రోగుల్లో యాసిడ్ ఎక్స్‌పోజర్ గణనీయంగా పెరిగిందని అధ్యయనం పేర్కొంది.

**తీపి తినాలనే కోరిక :** డార్క్ చాక్లెట్‌లో మిల్క్ చాక్లెట్ కంటే తక్కువ చక్కెర ఉన్నప్పటికీ, అది తీపి కోరికలను ప్రేరేపిస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. దీన్ని రాత్రి సమయంలో అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు, బరువు పెరగడానికి దారి తీస్తాయని చెబుతున్నారు. ఉదయం లేదా సాయంత్రం/రాత్రి చాక్లెట్ తినడం వల్ల శక్తి సమతుల్యత భిన్నంగా ప్రభావితమవుతుంది. శక్తి తీసుకోవడంలో మార్పులు, ఉపరితల ఆక్సీకరణ, మైక్రోబయోటా, సిర్కాడియన్-సంబంధిత వేరియబుల్స్ కారణంగా శరీర బరువుపై ప్రభావం చూపుతుందని ప్రచురించింది.రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినాలనుకుంటే తక్కువ మొత్తంలో, నిద్రవేళకు కనీసం 1-2 గంటల ముందు తినడం మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో 70 శాతం అంతకంటే ఎక్కువ కోకో కంటెంట్ ఉన్న డార్క్ చాక్లెట్‌ను మితంగా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన ఫ్లేవనాయిడ్లు ఎక్కువగా ఉండి, చక్కెర తక్కువగా ఉంటుందని తెలియజేస్తున్నారు. అంతేకాకుండా, నిద్ర భంగం కలగకుండా ప్రశాంతత, మానసిక స్థితిని పెంచే ప్రయోజనాలను ఆస్వాదించవచ్చని సలహా ఇస్తున్నారు. ఒకవేళ మీకు నిద్ర సమస్యలు లేదా కెఫిన్ సున్నితత్వం ఉంటే, రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినకపోవడమే మంచిదని సిఫార్సు చేస్తున్నారు.

# 'ఇరుముడి' బాక్సాఫీస్ ప్రభంజనం.. 2026లో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన తెలుగు సినిమా!




మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా.. వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటికే తొలి వీకెండ్‌లోనే రూ.80 కోట్ల గ్రాస్ మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న ప్రాంతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా.. తాజాగా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. 'ఇరుముడి' 2026లో విడుదలైన తెలుగు సినిమాల్లో తొలి ఆదివారం అత్యధిక మంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చిన చిత్రంగా నిలిచింది. ఫుట్‌ఫాల్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డు నమోదు చేయడం ఇప్పుడు టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ ఘనతను టికెట్ ధరల పెంపు లేకుండానే, అలానే హాలీడేస్ కూడా లేని సమయంలో ఈ ఘనత సాధించడం విశేషం. సాధారణ టికెట్ ధరలతోనే ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు రావడం 'ఇరుముడి'పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, మౌత్ పబ్లిసిటీ 'ఇరుముడి'కు ప్రధాన బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సిఫార్సు చేయడంతో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో కేవలం ఓపెనింగ్ వీకెండ్‌కే పరిమితం కాకుండా.. లాంగ్ రన్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుస రికార్డులతో దూసుకుపోతున్న 'ఇరుముడి'.. రవితేజ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా పయనిస్తోంది. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా.. సోమవారం నుంచి కూడా బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రేక్షకుల సపోర్ట్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని బాక్సాఫీస్ మైలురాళ్లను అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. 'ఇరుముడి' చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవిస్తూ ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రవితేజతో పాటు సినిమాలో సాయి కుమార్, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు పోషించారు.మొదటి వీకెండ్‌లోనే రూ.80 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం, ఇప్పుడు 2026లో అత్యధిక తొలి ఆదివారం ఫుట్‌ఫాల్స్ నమోదు చేసిన తెలుగు చిత్రంగా నిలవడం ద్వారా 'ఇరుముడి' బాక్సాఫీస్ రన్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.




# సర్దార్ 2 ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే.. ఆసక్తి రేకెత్తిస్తోన్న కార్తీ లుక్

కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సర్దార్. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 వస్తుందని తెలిసిందే. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 లో తంగలాన్ ఫేం మాళవిక మోహనన్, అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మ్యూజికల్ ప్రమోషనల్ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 మీఖఎఅశ్రీఎవవతీఘ ఫస్ట్ సింగిల్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో కార్తీ మురుగన్ శూలాన్ని చేతపట్టుకొని ఉండగా.. మరోవైపు నెమళ్లను చూడొచ్చు. తాజా లుక్ సాంగ్ ఎలా ఉండబోతుందని క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని పాన్-ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేసిందట పీఎస్ మిత్రన్ టీం.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం.. గెట్ రెడీ అంటోన్న నాని టీం..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ (ంఎజు ్రాూాూాణ×ూజు). దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్షయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భూలోకంలో బాయ్స్ వదులుతారా?.. ఫుల్ ఫన్‌గా ట్రైలర్

అల్లరి నరేష్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. కామెడీ గోస్ కాస్మిక్ అన్నది ట్యాగ్‌లైన్ ఈ సినిమాకు చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్-- హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీని తలపిస్తోంది. ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన రంభ, ఊర్వశి, మేనక ఎలాంటి ఇబ్బందులు పడ్డారనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కాగా.. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నారు. ఈ మూవీలో నరేష్ వీకే, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 4న గ్రాండ్ రిలీజ్ కానుంది.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314